# ఆశా రేఖ

రచన :
శ్రీ వడ్లమాని కామేశ్వరరావు.

కమ్ముకొస్తున్న చిమ్మచీకట్లు ఒక్కుమ్మడిగా విశాలవిశ్వాన్ని వ్యాపించాయి. సాగరంలో యీదులాడి తీరంచేరుటకొఱకు పరితపించే నావలాగున, జీవిత సాగరంలో దరికానక కొట్టుకుంటూ చావలేక బ్రతకలేక బ్రతుకులు సాగించుచున్న శ్రామిక జీవులు, బాధాపూరిత హృధయాల్తో, భారమైన అడుగులు వేసుకుంటూ ఒక్కొక్కరేతమయిండ్లకు చేరుకొంటున్నారు. మినుకు, మినుకుమనే నక్షత్రపుకాంతులనంతాకాశాన్ని కలయజూస్తున్నాయ్! చిమ్మ చీకటిలో చక్కనిగాలి దోబూచులాడుతోంది.

భారంగా పడుచున్న చడుగుల్తో రామమూర్తి బజారునుదాటి హాస్పిటల్ రోడ్డువెపు నడక సాగించాడు. ఎదురుగా ఫర్లాంగు దూరంలో గోచరిస్తున్న తాలూకాఫీసు మెయిన్ గేటుపద్ద దీపం మినుకు, మినుకుమంటోంది. తారస్థాయి నందుకుంటున్నవిషాద గీతం యెడమవైపుగా యున్న శ్రీమంతుల యింట్లోంచి మెల్లగా రేడియోలో విన్పిస్తోంది. తడబడుతున్న అడుగులతో మెల్లగా నాల్గు జంక్షనుచేరేసరికి ఎదురైన ఆఫీసరును తప్పించుకుని తిన్నగా శివాలయం దారిపట్టాడు. జీవిత సమరంలో శక్తివంచన లేకుండా పోట్లాడి, అలసొలసి అరమోట్టుకన్నులతో, జీవితంలో ఆశలన్నీ అడుగంటిపోయిన చైతన్యవిహీనుని వలె కన్పిస్తున్నాడు రామ్మూర్తి. కాని వీటిని లెక్కచేయనట్లు యేకాగ్రదీక్షతో నడుస్తున్నాడతడు,

ఎదురుగా శివాలయం కన్పించింది. ఊరుకు మైలుదూరంలో ఉన్న ఆ శివాలయాన్ని చూస్తే, యెక్కడలేనిజాలిపుట్టుకొచ్చిందతడికి. శిథిలావస్థలో దీపంగా గోచరిస్తున్న ఆఆయ ప్రాంగణంలోనికి పోయి, యొక రాతిపలకపై చతికిలబడ్డాడు. అసిపోయిన కన్నులతో ఆలయాన్నంతా ఒకసారిచూసి తనలోతనే నవ్వుకున్నాడు. ఎన్నేళ్ళయిందో దీన్ని నిర్మించి, రాగభోగాలు లేక దీర్ఘావస్థలో నున్న యీ ఆలయంలో నా భగవంతుడైన ఈశ్వరుడు తలదాచుకుంటున్నాడు. ఎంత దయలేనిదీ లోకం! భగవంతుడనైనా లెక్కచేయక కులాసాగా కాలంగడుపుచున్న యీ గ్రామస్తులని చూసి తనలో అసహ్యించుకున్నాడు. కడుపునిండా తిండిలేక కట్టుకొనుటకు గుడ్డలేక, కాలం గడుపుతున్న యీ మనుష్యజాతికి భగవంతుడ్ని సందర్శించుకోడానికి తైమేది? తరచిచూడగా యీ ఆలయచరిత్ర,తన జీవితచరిత్ర ఒక్కమాదిరిగా ఉన్నాయనిపించింది రామ్మూర్తికి. తన జీవితం? గతజీవితస్మృతులు కళ్ళముందు నాట్యమాడాయి,

నిశబ్దమైన ప్రకృతిలో జీవించడం, అంతులేని శూన్యంలోనికి వీక్షించడం భగ్నజీవతాలకు శాంతిమార్గాలు కాబోలు. జీవితంలో సర్వవిధాలా ఓడిపోయి చావుబ్రతుకుల సంధి యుద్ధంలో తారట్లాడుతూ జీవించడమే మానవజీవితలక్ష్యమా? తను పుట్టింది పల్లెటూరిపూరిగుడిశెలో. పుట్టిన పదిరోజుల్లో

(తరువాయి 90వ పేజీలో)